ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం

చొప్పదండి/గంగాధర/రామడగు/బోయినపల్లి: ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం కోరారు. చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తుందన్నారు. గుమ్లాపూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెల్మ రఘుపతిరెడ్డి, వార్డు సభ్యులు వెల్మ మాలతి, మంగ, కడారి రత్నకుమారి కాంగ్రెస్‌లో చేరగా సత్యం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరో 20 మంది కుల సంఘాల సభ్యులు పార్టీలో చేరారు.

ఒక్కసారి అవకాశమివ్వండి

ఒక్కసారి అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మేడిపల్లి సత్యం ఓటర్లను అభ్యర్థించారు. గంగాధర మండలం వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. నారాయణపూర్ రిజర్వాయర్ కుడి,ఎడమ కాలువల పనులు పూర్తి చేస్తానని, ఎల్లమ్మ చెరువు కట్ట మరమ్మతు చేయిస్తానని, ముంపు గ్రామాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద పరిహారం ఇప్పిస్తానన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే పుట్టిన ఊరు నారాయణపూర్, పెరిగిన ఊరు గంగాధర, ప్రస్తుతం ఉంటున్న బూర్గుపల్లి గ్రామానికి చేసిందేమీ లేదన్నారు. ఎల్లమ్మ చెరువు తెగి రెండేళ్లు కావస్తున్నా మరమ్మతు లేదన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. పదేళ్లుగా మీ వెంటే ఉంటున్న అవకాశం ఇవ్వాలని కోరారు.


రామడుగు: వెలిచాలలో ఎన్నికల ప్రచారంలో మేడిపల్లి సత్యం, నాయకులు

ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని మేడిపల్లి సత్యం తెలిపారు. రామడుగు మండలం వెలిచాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వెంట పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్యప్రసన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంజనీప్రసాద్, మాజీ ఎంపీపీ నర్సింగరావు, కొండగట్టు దేవస్థానం బోర్డు సభ్యులు యాదగిరి, నాయకులు తిరుపతి, శంకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు, బీఆర్ఎస్ నాయకుడు సంది సంపత్ కుమార్ మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సంపత్‌తో పాటు ఆయన సతీమణి గ్రామ సర్పంచ్ సంది సౌందర్య, ఉపసర్పంచు నారాయణ వార్డు సభ్యుడు లక్ష్మన్, రెడ్డి, మున్నూరు కాపు సంఘాల అధ్యక్షులు పోరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సంది శేఖర్, తిప్పరవేని కనుకయ్య తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొలుమాల శంకర్, తదితరులు ఉన్నారు.


కాంగ్రెస్‌లో చేరిన సంది సంపత్, తదితరులు

దళితుల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు కేసీఆర్

- బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి


మాట్లాడుతున్న పాడి కౌశిక్‌రెడ్డి


చెల్పూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని

హుజూరాబాద్‌రూరల్/జమ్మికుంట/వీణవంక: హుజూరాబాద్ మండలంలోని ఇందిరానగర్‌లో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా గెలిపించాలని, నియోజకవర్గంలో అభివృద్ధి చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనని అన్నారు. దళితబంధు పైలెట్ ప్రాజెక్టుగా హుజూరాబాద్‌ను ఎంపిక చేసి నియోజకవర్గంలోని దళితుల అభివృద్ధికి రూ.10 లక్షల చొప్పున కేటాయించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన గొప్పనాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 24 గంటల ఉచిత కరెంటుతో పాటు రుణమాఫీ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం ప్రవేశపట్టిన మేనిఫెస్టోతో సంక్షేమం పరుగులు పెడుతుందని, పదిహేనేళ్లుగా నియోజకవర్గ ప్రజల మధ్య ఉంటున్నాను, ఏ ఆపద వచ్చినా నేనున్నా అంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని తెలిపారు. నా కష్టాన్ని గుర్తించి ఓటేసి గెలిపించాలని కోరారు. మండలంలోని చెల్పూర్ గ్రామంలో కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలోని అంశాలు, ఎమ్మెల్యేగా గెలిపిస్తే చేయనున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో ఎంపీపీ రాణి సురేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ జయసుధ వాసుదేవారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సదానందం, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రజిత, నాయకులు పాల్గొన్నారు.

గడప గడపకు తిరుగుతూ ప్రచారం

జమ్మికుంట మున్సిపల్ పరిధి కొత్తపల్లి 20, పట్టణంలోని 21వ వార్డుల్లో కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ఆయా వార్డుల కౌన్సిలర్లు గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. వార్డు కౌన్సిలర్ రాధాసదానందం, వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు వెంకటనర్సయ్య, రాజేశం, రాజు, రాం మహేశ్, శేఖర్, రమణ, రాజు, సమ్మయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగరడం ఖాయం

హుజూరాబాద్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్‌రావు అన్నారు. వీణవంక మండలం చల్లూర్‌లో కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పొదిల్ల రమేశ్, తాండ్ర శంకర్, బొంగోని రాజయ్య గౌడ్, జక్కు నారాయణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ముదిగంటి శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

‘గౌరవెల్లి’ని పూర్తి చేస్తాం

- బీఆర్ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి సతీష్‌కుమార్

ఎల్కతుర్తి: మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి.. గ్రామాల్లో నిలిచిపోయిన పెండింగ్ పనులను పూర్తి చేసుకుందామని బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం ఎల్కతుర్తి మండలంలోని శాంతినగర్, పొలాటిపల్లి, దండేపల్లి, తుర్కపల్లి, కేశవాపూర్, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మూడో అధికారంలోకి రాగానే తెల్లరేషన్ కార్డు కలిగిన వారందరికీ సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద పేద మహిళలకు 3 వేలు, రూ.400కే గ్యాస్ సిలిండర్, ఆసరా పింఛన్ 5వేలు, మహిళా స్వశక్తి గ్రూపుల కోసం సొంత భవనాలను నిర్మిస్తామన్నారు. అంతేకాకుండా గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి మొట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సాగునీటితో సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా బీడుబారిన నేలలను పచ్చని మాగాణిగా మార్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తనను మరోసారి ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు జెడ్పీ చైర్మన్ సుదీర్‌కుమార్ మాట్లాడారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తిరిగి పాత రోజులు వస్తాయన్నారు. ఆ రోజులు రాకుండా ఉండాలంటే తిరిగి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు మేకల స్వప్న, జక్కుల అనిత, జెడ్పీటీసీ వంగ రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, మారుపాటి మహేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు గోల్లె మహేందర్, తంగెడ మహేందర్, పిట్టల మహేందర్, సమ్మయ్య, చెవుల కొమురయ్య, దేవేందర్‌రావు, ఈర కృష్ణవేణి మహేందర్, వినయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. కేశవాపూర్‌లో పలువురు యువత బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని కోరారు.


కేశవాపూర్‌లో అభివాదం చేస్తున్న సతీశ్‌కుమార్


ప్రచారంలో ప్రజలు

సతీశ్‌కుమార్‌ను గెలిపించాలి

హుస్నాబాద్: బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని హుస్నాబాద్, హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అభ్యర్థించారు. ఆదివారం ఆస్పత్రి నుంచి ఆయన ప్రజలకు సందేశం పంపారు. రెండు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

- కాంగ్రెస్ మానకొండూర్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్/గన్నేరువరం: చేతులెత్తి మొక్కుతున్నా బీఆర్ఎస్‌ను గద్దె దించడానికి చేతిగుర్తుకు ఓటెయ్యండి అని కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. చెంజర్ల, లక్ష్మీపూర్, వేగురుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్లు అవకాశమిస్తే ఏం అభివృద్ధి చేశావని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై మండిపడ్డారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లే ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేసే పనులు వివరించారు. నా భర్తను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గంలో వందపడకల ఆసుపత్రి కట్టిస్తామని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తామని కవ్వంపల్లి సతీమణి అనురాధ అన్నారు. ఎంపీపీ సులోచన శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు అర్చనభగవాన్‌రెడ్డి, మురళి, మండల అధ్యక్షుడు రవీంద్రాచారి, ఉపసర్పంచ్‌కుమార్, తదితరులున్నారు.

పార్టీలో ఉంటే దేవుళ్లం.. లేకుంటే దయ్యాలమా?

బీఆర్ఎస్‌లో ఉంటే దేవుళ్లం లేకుంటే దయ్యాలమా అంటూ ఎంపీపీ ముద్దసాని సులోచన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేగురుపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో వేగురుపల్లి వచ్చి తనపై తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. డబ్బులు తీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేరాననని, ఎంపీపీ కులం గురించి ఆరోపణలు చేశారని, పార్టీలో ఉన్నప్పుడు గుర్తుకురాలేదా అంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. రాజకీయంగా దాడి చేయాలి, వ్యక్తిగతంగా మాట్లాడితే ఉరికిస్తామన్నారు. మానకొండూర్‌లో దళితబంధు ప్రవేశపెడతానని సీఎం కేసీఆర్ చెప్పడం వెనుక ఆంతర్యం మానకొండూర్‌లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఓటమిని అంగీకరించినట్టేనని అన్నారు.


కవ్వంపల్లి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు

కమీషన్ల రసమయికి గుణపాఠం చెప్పాలి

కమీషన్ల రసమయికి ప్రజలు గుణపాఠం చెప్పాలని కవ్వంపల్లి అన్నారు. గన్నేరువరం మండలం మాదాపూర్, కాసింపేట గ్రామాల్లో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ పదవులు అమ్ముకునే రసమయికి అభివృద్ధి పట్టదని విమర్శించారు. రసమయి హ్యాట్రిక్ విజయం సాగిస్తానని విర్రవీగుతున్నాడని,ప్రజలు దిమ్మతిరిగే షాక్ ఇవ్వబోతున్నారని అన్నారు. వివిధ గ్రామాలకు చెందిన సుమారు 250 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీపీ మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ కోటి, మండల అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శి సునీల్, జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచులు నరసింహారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, ఎస్సీ బీసీ సెల్ మండల అధ్యక్షులు అనిల్, మల్లేశం, నాయకులు మల్లేశం, దేవయ్య, చంద్రారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కవ్వంపల్లి సత్యనారాయణ

వీటికి అనుమతి ఎందుకు తీసుకోలేదు?


చౌటపల్లిలో డప్పుకొడుతున్న పొన్నం ప్రభాకర్

అక్కన్నపేట(హుస్నాబాద్): రైతుబంధు మాదిరిలాగే బీసీ, దళితబంధు కింద లబ్ధిదారులకు డబ్బులు ఇచ్చేందుకు ఈసీ నుంచి అనుమతులు ఎందుకు తీసుకోరాలేదని కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అడిగారు. నియోజకవర్గ ప్రజలు ఈసారి మార్పును కోరుకుంటున్నారని అన్నారు. మండలంలోని చౌటపల్లి, అంతక్కపేట, గుబ్బడి, కేశనాయక్‌తండా, అక్కన్నపేట, మంచినీళ్లబండ గ్రామ పరిధిలో ఉన్న యాటకార్లపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు.

పదేళ్లలో బీఆర్ఎస్ అక్రమాలు..

కోహెడరూరల్(హుస్నాబాద్): 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ అనేక అక్రమాలకు, అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ హుస్నాబాద్ అభ్యర్థి ప్రభాకర్ విమర్శించారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో బూత్ స్థాయిలో ప్రచారం నిర్వహించారు.

ఓటుతో బుద్ధి చెప్పండి

సైదాపూర్: రాజ్యాంగ వ్యతిరేకులకు ఓటు ద్వారా బుద్ధిచెప్పాలని, రాజ్యాంగాన్ని గౌరవించే కాంగ్రెస్‌ను గెలిపించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఆయన పాత బస్టాండ్‌లో టీపాయింట్ వద్ద విలేకరులతో సమావేశం నిర్వహించారు.

- ఈ ఎన్నికల్లో ముదిరాజులు సంపూర్ణంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంద నగేశ్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, చిగురుమామిడి జెడ్పీటీసీ గీకురు రవిందర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ముదిరాజు కులనాయకులతో కలిసి వారు విలేకరులతో సమావేశం నిర్వహించారు.

చిగురుమామిడిలో..

చిగురుమామిడి: మండల గౌడ సంఘం నాయకుల మద్దతు ముమ్మాటికి ప్రభాకర్ కే ఉంటుందని నాయకులు తెలిపారు. ఆదివారం వారు మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. కల్లుగీత కార్మికులకు బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలన్నారు.

ఎన్ని కుట్రలు చేసినా ఎగిరేది గులాబీ జెండానే

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నాయకులు

తిమ్మాపూర్: ఎన్ని కుట్రలు చేసినా ఎగిరేది గులాబీ జెండానే అని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మహాత్మానగర్, తిమ్మాపూర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రసమయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మానకొండూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయం చేస్తూ వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారని అలాంటి వారిని పట్టించుకోమన్నారు. ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కడతారని, రసమయికి యాభైవేల మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతిరెడ్డి వనిత, సర్పంచులు శ్రీవాణి, నీలమ్మ, ఎంపీటీసీ మమత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, దుండ్ర రాజయ్య, వీరారెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతి రెడ్డి, ఏకానందం, వెంకటరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలుచేస్తాం

- హుజూరాబాద్ అభ్యర్థి వొడితెల ప్రణవ్

హుజూరాబాద్/జమ్మికుంట: కాంగ్రెస్ గెలిచాక ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని హుజూరాబాద్ అభ్యర్థి వొడితెల ప్రణవ్ అన్నారు. పట్టణంలోని సీఎస్ఐతో పాటు వివిధ చర్చిల్లో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు ప్రణవ్‌ను శాలువాలతో సత్కరించారు. పట్టణంలోని సూపర్ బజార్, డీసీఎంఎస్ కాంప్లెక్స్ ఏరియాలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, పక్కా రాష్ట్రంలో పార్టీ హామీలను పక్కాగా అమలు చేస్తుందని, కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చి మాట తప్పనిది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, ఎన్ఎస్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్, దయానంద్, ఉమేశ్, తదితరుల ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

జమ్మికుంట పట్టణానికి చెందిన మైనారిటీ నాయకుడు మహమ్మద్ రంజాన్, మండలంలోని మడిపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండి కుమారస్వామి, బీజేపీ సీనియర్ నాయకులు అప్పాల రవి, నాగపురి శ్రీనివాస్‌తోపాటు వంది మంది కాంగ్రెస్‌లో చేరారు. ప్రణవ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రణవ్ గెలుపు కోసం కృషి చేస్తామని, అధికార పార్టీకి తగిన బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, బీసీ మండల నాయకులు సదానందం, ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో వొడితెల ప్రణవ్

ఆధ్యాత్మికం


హుజూరాబాద్ : దేవాలయంలో పూజలు చేస్తున్న దంపతులు


జమ్మికుంట: సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న దంపతులు

ఆలయ వార్షికోత్సవం, సామూహిక శ్రీసత్యనారాయణ వ్రతం

హుజూరాబాద్: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని కార్తీక మాసం సందర్భంగా ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. బ్రహ్మశ్రీ గూడా జగదీశ్వరశర్మ స్వామివారి వ్రతం, కథ, వ్రత విశిష్టత వివరించారు. వ్రతం అనంతరం ఆలయ ప్రధాన పూజారులు సుజిత్, కిరణ్ ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో ఈదులకంటి రవీందర్‌రెడ్డిరమ, కొత్త సరళ, అశోక్‌రెడ్డి, శివనాథుని కల్పన, వేణుగోపాల్, మెరుగు శోభారాణి, రాజిరెడ్డి దంపతులు అన్నదానం చేశారు.

జమ్మికుంట: పట్టణంలోని వెంకటాద్రినగర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేంద్రగుప్తా ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక శ్రీసత్యనారాయణ వ్రతం నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకొని వేద పండితులు హరికృష్ణమాచార్యులు, వేణుగోపాలచార్యులు వేద మంత్రోచ్ఛరణల మధ్య కార్యక్రమం కొనసాగింది. పట్టణంలోని 38 జంటలు వ్రతంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహాఅన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత


చెక్కు అందిస్తున్న గెల్లు శ్రీనివాస్‌యాదవ్

హుజూరాబాద్: పట్టణంలోని విశ్వకర్మ సంఘం భవన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ హాజరై మాట్లాడారు. సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కేసీఆర్‌కు ఓటేయాలని కోరారు. అనంతరం విశ్వకర్మ సంఘ అభివృద్ధికి మున్సిపల్ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్‌తో కలిసి రూ.లక్ష చెక్కు అందజేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రఘుచారి, నాయకులు గందె శ్రీనివాస్, తాటికొండ శ్రీనివాస్, భిక్షపతి, రాజు, సమ్మయ్య, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

ఎన్‌సీసీ దినోత్సవం


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కందుకూరి శంకర్

హుజూరాబాద్‌రూరల్: సమాజాభివృద్ధిలో ఎన్‌సీసీ విద్యార్థులు భాగస్వాములవ్వాలని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. ఆదివారం కళాశాల ఆడిటోరియంలో ఎన్‌సీసీ దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ఎన్‌సీసీతో విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. కళాశాల విద్యార్థులు ఎన్‌సీసీలో చేరి ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అనంతరం ఎన్‌సీసీ అధికారి కల్లెం రవీంద్రబాబు ఎన్‌సీసీ ప్రయోజనాలు వివరించారు.



ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

చొప్పదండి: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఏవైఎస్ అధ్యక్షుడు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజ్యాంగం చిత్రపటానికి పూలమాల వేసి ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన రాజ్యాంగం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో గంగయ్య, సుధాకర్, జహీర్, నారాయణ, రాజు, నరేందర్, శంకరయ్య, చంద్రశేఖర్, హరీశ్, అనిల్, రమేశ్, కిరణ్, సందీప్, అనిల్, వంశీ, నాగరాజు, చందు, సాగర్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.